# ఎన్నికల నిబంధనలు అమలు చేయాలి

- నోడల్ అధికారులతో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



కంట్రోల్‌రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 10 : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి నోడల్‌టీమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ప్రతి సెక్టార్ అధికారికి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలకు కేటాయించిన విధులు, నిబంధనలను తప్పకుండా పాటిస్తూ క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో ముందస్తుగా ఆధారాలు సేకరించాలని, రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, భువనగిరి ఆర్డీఓ అమరేందర్, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద పాల్గొన్నారు.

### సమన్వయంతో పనిచేయాలి

ఎన్నికల నిర్వహణపై నోడల్ బృందాలు సమన్వయంతో పనిచేసి నివేదికలు సకాలంలో సమర్పించాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సూచించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, అధికారులు ఉన్నారు.

### ఎన్నికల కోడ్ అమలు

భువనగిరి కలెక్టరేట్ : ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3194 వాల్ పేయింటింగ్స్, 5435 పోస్టర్లు, 5280 బ్యానర్లు, ఇతర చోట్ల 370 బ్యానర్లు తొలగించినట్లు పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల్లోనూ తొలగించినట్లు తెలిపారు. ఇప్పటివరకు రూ.3,47,312 విలువైన మద్యం పట్టుకున్నామని, 77 మందిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు.

# బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

- కార్యకర్తలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి
- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

బీబీనగర్, అక్టోబర్ 10 : రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ మరోసారి విజయం సాధించడం ఖాయమని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించి పార్టీ విజయానికి కృషి చేయాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలోని రిసార్ట్స్‌లో మంగళవారం నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 16న సీఎం కేసీఆర్ అధ్యక్షతన భువనగిరి పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు గోలి పింగల్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేశ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు గోరుకంటి బాలచందర్, నాయకులు ఆకుల ప్రభాకర్, వివిధ గ్రామాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



వలిగొండ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు

### ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిని కలిసిన ప్రజాప్రతినిధులు

వలిగొండ, అక్టోబర్10: మత్స్యాద్రి వేములకొండ అర్రూరును కొత్త మండలంగా ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా ఆ మండలానికి చెందిన వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రత్యేక మండలంగా ఏర్పాటుకు చేసేందుకు కృషి చేసినందుకు పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, చిట్టెడి జనార్ధన్‌రెడ్డి, చిట్టెడి వెంకట్‌రాంరెడ్డి, కేశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, సోలిపురం సాగర్‌రెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి, గూడూరు శివశాంత్‌రెడ్డి, ఏనుగు అంజిరెడ్డి, శివరాత్రి శ్రీను, చెరుకు శివయ్య, కావటి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్ సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

భువనగిరి అర్బన్ : ఈ నెల 16న భువనగిరిలో నిర్వహించే ఆశీర్వాద సభా స్థలాన్ని మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. సభకోసం చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత కాంట్రాక్టర్‌తో చర్చించారు. సభకు ప్రజలు వచ్చేందుకు దారులు విశాలంగా ఉంచాలని, కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు ఏవీ.కిరణ్‌కుమార్, జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధానన్యాయమూర్తి మారుతీదేవి

# మానసిక ఆరోగ్యంతోనే అన్ని రంగాల్లో విజయం

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షురాలు మారుతీదేవి

భువనగిరి అర్బన్, అక్టోబర్ 10 : మానసిక ఆరోగ్యంతోనే విజయాలు సాధించవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు కె.మారుతీదేవి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని స్టాన్ ఫోర్డ్ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. మానసికంగా ధృడంగా ఉంటేనే చదువులోనూ, చేసే వృత్తిలోను ఒత్తిడి లేకుండా రాణించగలుగుతారన్నారు. ప్రతి విషయంలో ఒత్తిడి పెంచుకోకుండా సమస్యలను అవగాహనతో పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం వివిధ చట్టాలపై విద్యార్థులకు వివరించారు. భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె.మురళీమోహన్, డాక్టర్ మురళి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నాగారం అంజయ్య, కళాశాల కరస్పాండెంట్ నిరంజన్‌రెడ్డి, న్యాయవాదులు సరగడ జైపాల్, జి.శంకర్, బాబూరావు, కుమారి వెన్నెల, హెచ్ఆర్డీ వరప్రసాద్, పారా లీగల్ వలంటీర్ కొడారి వెంకటేశ్, కళాశాల ప్రిన్సిపాల్స్ ఎండీ.జహంగీర్ అలీ, వెంకట్‌రెడ్డి, పాండు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### నేడు బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 10 : ఈ నెల 11న ఉదయం 9 గంటలకు భూదాన్ పోచంపల్లిలోని బాలాజీ ఫంక్షన్‌హాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిలువేరు బాలనరసింహ, బందారపు లక్ష్మణ్‌గౌడ్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సమావేశానికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరు కానున్నారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

### 50 కిలోల గంజాయి పట్టివేత

నందికొండ, అక్టోబర్ 3 : ఆంధ్రా ప్రాంతం నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న గంజాయి ప్యాకెట్లను నందికొండలోని సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ బీసన్న వివరాలు వెల్లడించారు. ఉమాకాంత్ ఆయన భార్య చౌదరి రుక్మిణి, మరో వ్యక్తి అర్‌బాజ్‌తో కలిసి పైలాన్‌కాలనీలోని సరిహద్దు వంతెన పై నుంచి నడుచుకుంటూ వస్తున్నారు. వారి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండడంతో ఎస్ఐ సంత్‌గౌడ్ తనిఖీ చేయగా 50 కిలోల గంజాయి ప్యాకెట్లు లభించాయి. వాటి విలువ రూ.12.5 లక్షలుగా పోలీసులు గుర్తించారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి

# అభివృద్ధికి మద్దతుగానే బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 10 : సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకే వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దేశ్‌ముఖి గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎంపీపీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకూ చేరాయని, లబ్ధిదారులందరూ బీఆర్ఎస్ వైపే ఉన్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో డి. జంగయ్య, నరసింహ, కొండల్, లక్ష్మణ్, శ్రీశైలం, వెంకటేశ్, శివ, సాయికిరణ్, రవి, సోను, రవికుమార్, మోహన్‌రెడ్డి, ఆనంద్‌చారి, కొండల్, మహేందర్, శ్రీను, నరేశ్, శేఖర్, రాఘవేందర్, రాము ఉన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ చిల్లర జంగయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ దుర్గం స్వప్నానరేశ్, మార్కెట్ డైరెక్టర్ ముత్యాల మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కనుమోని కుమార్, నాయకులు నూకల అశోక్, మచ్చేందర్, దుర్గం జంగయ్య, జక్కుల శివ, రవికుమార్, సింహాద్రి, మోహన్‌రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

# ఫొటో, వీడియో గ్రాఫర్స్ మండల కార్యవర్గం ఎన్నిక



ఎన్నిక సమావేశంలో మాట్లాడుతున్న సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 10 : ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల కార్యవర్గాన్ని మంగళవారం సంఘం జిల్లా అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా భోగ చంద్రశేఖర్ గౌరవ సలహాదారుగా దోర్నాల మధు, అధ్యక్షుడిగా దోరనాల గణేశ్, ఉపాధ్యక్షులుగా సీత శ్రవణ్ , చెక్క మల్లేశ్, కేమ విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా మక్తల కృష్ణగౌడ్, కోశాధికారిగా రవ్వ నవీన్, సహాయ కార్యదర్శిగా దొడ్డమోని వంశీధర్, రాయబండి వెంకటాచారి, కుటుంబ భరోసా ప్రతినిధిగా సుంకరి నరేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, కౌన్సిలర్ గుండు మధు, జిల్లా ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దిడ్డికాడి రాము, జిల్లా గౌరవ అధ్యక్షుడు బొమ్మగాని గణేశ్ పాల్గొన్నారు.

# పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

వలిగొండ, అక్టోబర్10: మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో ఇటీవల మృతి చెందిన కందుల అంజయ్య, బందారపు రాములమ్మ, మాద జగన్ గౌడ్ కుటుంబాలకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పైళ్ల ఫౌండేషన్ ద్వారా రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. సదరు సాయాన్ని మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు మాద శంకర్‌గౌడ్ అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిరికొండ జహంగీర్, కందుల మహేశ్, కందుల శంకరయ్య, బందారపు మల్లయ్య, నల్ల దుర్గయ్య, కుమ్మరి నరసింహ, జువ్వగాని నరసింహ, మార్క సత్యనారాయణ,కందుల ప్రవీణ్, మాద జగన్‌గౌడ్, సతీశ్ గౌడ్ పాల్గొన్నారు.

### ఆలయ నిర్మాణానికి ..

బీబీనగర్ : మండలంలోని పల్లెగూడెం గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోలి పింగల్ రెడ్డి మంగళవారం రూ.1,00,116 అందించారు. సదరు విరాళాన్ని సర్పంచ్ సప్పిడి భారత మ్మాసంజీవరెడ్డికి అందించారు. కార్యక్రమంలో పల్లె యాదిరెడ్డి, పల్లె భూపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, అప్పారెడ్డి వీరారెడ్డి పాల్గొన్నారు.



రెడ్లరేపాకలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు